విశాలాంధ్ర కృష్ణా జిల్లా

కట్టుదిట్టంగా పదోతరగతి పరీక్షలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక): జిల్లాలో పదవ తరగతి పరీక్షలు అత్యంత కట్టుదిట్టమైన ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో శనివారం కలెక్టర్ స్థానిక నిర్మల హైస్కూల్, కోనేరు బసవపున్నయ్య బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు పదవ తరగతి పరీక్షల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనటులకు తావులేకుండా నిర్వహిస్తున్నామని, శనివారం నిర్వహిస్తున్న ఇంగ్లీషు పరీక్షలకు 154 పరీక్ష కేంద్రాల ద్వారా. 27,163 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయినట్లు తెలిపారు. 27,396 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 233 మంది గైరహాజరయిన్నట్లు చెప్పారు. పరీక్షలను ప్రశాంతంగా నిర్వహిస్తున్నామని ఐదు ఫ్లైయింగ్ స్కాడ్లను, పరీక్ష కేంద్రాలకు 1,354 ఇన్విజిలేటర్లను నియమించి, పరీక్షల కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు 100 మీటర్ల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తుతో పరీక్ష కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకున్నామని, విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా రాత్రి వేళలో విద్యుత్ సరఫరా చేసేలా విద్యుత్ అధికారులకు ఆదేశించామన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులను అందుబాటులో ఉంచామన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు ఎటువంటి మొబైల్ ఫోన్లను, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకుండా అన్ని ముందుస్తు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. పరీక్షల అనంతరం 19వ తేది నుండి 26వ తేది వరకు స్థానిక బిషప్ అజరయ్య పాఠశాలలో స్పాట్ వాల్యేషన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

పోలీస్‌కు అభినందన

పదో తరగతి కేంద్రాలను పరిశీలించేందుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ డిల్లీరావు, డీఇవో సీవీ.రేణుకల ఫోన్లను పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు డిపాజిట్ చేసుకోవటంపై కలెక్టర్ వారిని అభినందించారు. తొలిత నిర్మల హైస్కూల్ చేరుకున్న కలెక్టర్ వద్ద నుండి బందోబస్తు నిర్వహిస్తున్న పటమట పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ ఎం.రామకృష్ణారావు మొబైల్ ఫోన్‌ను డిపాజిట్ చేసుకున్నారు. పడమట కోనేరు బసవపున్నయ్య బాలుర ఉన్నత పాఠశాలలో బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్ఐ ఎం.రంగనాధుడు జిల్లా కలెక్టర్, డీఇవో మొబైల్ఫోన్లను డిపాజిట్ చేయాలని కోరగా వెంటనే మొబైల్ ఫోను డిపాజిట్ చేసిన కలెక్టర్ పోలీస్ అధికారులను అభినందించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితులలో మొబైల్ ఫోను అనుమతించరాదన్న ఆదేశాలను తుచ తప్పకుండా పాటించడం పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తున్నారనేదానికి నిదర్శనమని కలెక్టర్ పేర్కొన్నారు.

68మంది రోగులకు పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలంలోని నిడుమోలు ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్ర పరిధిలో గల కాజ-1 సచివాలయం విలేజ్ హెల్త్ క్లినిక్ లో శనివారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్/104 వైద్య శిబిరంలో 68 మంది రోగులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలోడాక్టర్ ఏ సాయి కిరణ్ (నిడుమోలు), ఎం ఎల్ హెచ్ పి జి జోత్స్న (కాజ), డేటా ఎంట్రీ ఆపరేటర్ కైలకోమలి(104), ఆశా వర్కర్స్ అరుణ, వెంకటేశ్వరమ్మ, రత్న లు పాల్గొన్నారు. అంగన్వాడి కేంద్రాలు, ఎలిమెంటరీ పాఠశాలలకు వెళ్ళి చిన్నారులకు పరీక్షలు నిర్వహించారు.

గ్రంథాలయ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-విజయవాడ: గ్రంథాలయ శాస్త్రంలో సర్టిఫికేట్ కోర్సులో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విజయవాడలోని పాతూరి నాగభూషణం గ్రంథాల శిక్షణాలయం ప్రిన్సిపల్ డాక్టర్ రావి శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియేట్ ఉత్తీర్ణత కలిగి 18 సంవత్సరాలు నిండిన వారు ప్రవేశానికి అర్హులని పేర్కొన్నారు. శిక్షణానంతరం ప్రభుత్వం వారు పరీక్షలు నిర్వహించి కోర్సులో ఉత్తీర్ణులు అయిన వారికి సర్టిఫికేట్ ఇస్తామన్నారు. ఆసక్తిగల వారు వివరాల కోసం 79953 13148, 92906 70671 ఫోన్ నంబర్‌లలో సంప్రదించాలని కోరారు.

గుడివాడలో మా నమ్మకం నువ్వే జగన్

విశాలాంధ్ర-గుడివాడ: వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను ఆధ్వర్యంలో శనివారం స్థానిక 32,35 వార్డులో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. గుడివాడ పట్టణ వైసీపీ ప్రధాన కార్యదర్శి చింతల భాస్కరరావు, మాజీ కౌన్సిలర్ వీరిశెట్టి నరసింహారావు, నాయకులు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

దాహార్తి తీర్చిన గుడివాడ పట్టణ జనసైనికులు

విశాలాంధ్ర-గుడివాడ: స్థానిక బస్టాండ్ సమీపంలో జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అధ్వర్యంలో శనివారం మజ్జిగ పంపిణి చేశారు. మున్సిపల్ అధికారులు చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలు దాహార్తి తీర్చాలని ఆయన కోరారు. నాయకులు షేక్ మీరాషరీఫ్, అయ్యప్ప, చరణ్, శివ, సురేష్ పాల్గొన్నారు.

వైసీపీకి సిగ్గుండాలి: బూరగడ్డ

విశాలాంధ్ర-గుడివాడ: ప్రజలకు ఇచ్చిన హామీలను మరచిన జగన్‌ను ప్రజలు ఏ విధంగా నమ్ముతారని, వైసీపీ నాయకులు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించడం సిగ్గుచేటని జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్ విమర్శించారు. శనివారం స్థానిక జనసేన కార్యాలయంలో శ్రీకాంత్ విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని మరచిన వైసీపీ నాయకులు ఏ విధంగా ప్రజల వద్దకు వెళతారని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. జనసేన నాయకుల కర్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రన్ ఫర్ జీసస్



విశాలాంధ్ర-గుడివాడ: పట్టణ దైవ సేవకుల అధ్యంలో శనివారం స్థానిక లింగవరంరోడ్ లోని రివైవల్ పెంతు కోస్తు ప్రార్ధన మందిరం వద్ద నుండి పామర్రురోడ్డులోని ఆర్సీఎం చర్చి-2 వరకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు జి.శ్యాంబాబు అధ్వర్యంలో నిర్వహిచారు. దేవుని సేవకులు సజ్జా బర్నబాస్, బిషప్ అప్పికట్ల జాషువా, కేజే విక్టర్ పాల్, ప్రార్థనలు చేసి రన్ ఫర్ జీసస్ ప్రారంభించారు. ఫాదర్ లూయిస్‌రాజు, దేవుని సేవకులు కమల సుధాకార్, మందా సువర్ణ బాబు,అడ్వకేట్ రాజేంద్రప్రసాద్, ఎలైజా, కరుణ సాగర్, చంటి, యెహేజ్కేలు, యేసు పాదం, కరుణ్‌కుమార్, విశ్వాసులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి-గన్నవరం రోడ్డుపై పొగ

విశాలాంధ్ర-గన్నవరం: 'మారదు లోకం ఇక మారదు కాలం' అన్నట్టు, ఎవ్వరు ఏమైనా ప్రాణాలు బలి కొన్న గన్నవరం నియోజకవర్గ ఆగిరిపల్లి-గన్నవరం రహదారిపై పొగ ప్రాణాలతో చెలగాటమాడుతున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. మాకేంటి మీకేంటి అన్నచందంగా గన్నవరం పంచాయతీ విధి విధానాలు ఉంటున్నాయి. ఎప్పుడు సమావేశం ఏర్పాటు చేసినా కుమ్ములాడుకోవడం తప్ప ప్రజల ప్రాణాలతో వారికి సంబంధమే లేదు. అధికారులకు ఫిర్యాదు చేసినా మాకేంటిలే అనే తప్ప ఎవ్వరూ పట్టించుకోవడం లేదు.

దూళ్ళవానిగూడెంలో మా నమ్మకం నీవే జగన్

విశాలాంధ్ర-పెదపారుపూడి: మండలంలోని పాములపాడు సచివాలయ పరిధిలో దూళ్ళవానిగూడెంలో మా నమ్మకం నీవే జగన్ అనే కార్యక్రమంలో భాగంగా గృహ సారథులు, వాలంటీర్ల సమక్షంలో వైసిపి సీనియర్ నేత చిగురుపాటి శ్రీధర్, సచివాలయ కన్వీనర్ సోడా బత్తిన అరుణకుమారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి వివరించారు. ఇంకా అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారిని గుర్తించి త్వరగా నూరు శాతం ప్రభుత్వ పథకాల అందించే విధంగా చర్యలు చేపట్టినట్లు శ్రీధర్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహసారథులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ శత జయంతి వేడుకలపై సమావేశం



విశాలాంధ్ర-పెదపారుపూడి: పామర్రు మండలం నిమ్మకూరు గ్రామంలో అన్న నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలలో భాగంగా సావనీర్ అండ్ వెబ్సైట్ కమిటీ నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ ఎన్టీఆర్ జీవిత చరిత్ర రాజకీయానికి ముందు, తర్వాత ఆధారాలతో కూడిన ఒక ప్రత్యేకమైన చరిత్ర రూపంలో బుక్ అండ్ వెబ్సైట్ లో బయోడేటాను తయారు చేయటానికి ముందస్తు ప్రణాళికగా సమావేశం మాజీ ఎమ్మెల్సీ టీ. డి. జనార్ధన్ ఆధ్వర్యంలో నిమ్మకూరులో జరిగినట్లు టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, నాయకులు కలపాల కిషోర్, గోగం రామారావు, మెండెం దాసు, దగాని లెనిన్, దానబోయిన వెంకటనారాయణ, చిలక ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసు ఛేదించిన గన్నవరం పోలీసులు

విశాలాంధ్ర-గన్నవరం: పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన మైనర్ మిస్సింగ్ కేసును ఎట్టకేలకే పోలీసులు ఛేదించారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు, సీఐ కనకారావు ఆదేశాల మేరకు ఎస్ఐ శ్రీనివాస్ రంగంలోకి దిగి తమ బృందంతో కలిసి దర్యాప్తు చేసి, 24 గంటలు గడవక ముందే బాలికను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

'పర్యావరణ హితపెన్నులు'కు ప్రశంసలు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం పెదముత్తేవి శ్రీ లక్ష్మీపతి స్వామి సంస్కృతోన్నత విద్యాలయ విద్యార్థులు రూపొందించిన 'పర్యావరణ హిత పెన్నులు' అంశం వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి, రాష్ట్రస్థాయి ప్రదర్శనలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ పోటీలను ఎన్టీఆర్ జిల్లాలోని ఎనికేపాడు మధువన్ హోటల్లో ఎస్.సి.ఈ.ఆర్.టి., ఎస్.ఎస్.ఏ, 8ఎన్.జి.ఓ. సంస్థలు నిర్వహించాయి. ఈ సందర్భంగా శనివారం ఈ.ఎం.డి.పి.మేనేజరు కిరణ్ కుమార్ పాఠశాలకు రూ.2వేలు, ఈ అంశాన్ని రూపొందించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా మూడు పెన్ డ్రైవ్‌లను, రూ.1500 నగదును, ఆరు రకాల ఐటమ్స్‌గల గిఫ్ట్ ప్యాక్‌లను బహుమతులుగా అందజేశారు. ఈ అంశం తయారీకి సహకరించిన విద్యార్థులకు సైతం రెండు పెన్ డ్రైవ్‌లతో పాటు రూ.1000 విలువ గలిగిన గిఫ్ట్ ప్యాక్‌లను హెచ్‌ఎం కే మాధవి ద్వారా స్వయంగా అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ ఎంబిఎల్ఎం సీతారాం గురూజీ తరఫున విద్యా కమిటీ మాజీ చైర్మన్ ముత్తేవి గౌర కృష్ణ, ఈ.ఎం.పి.డి. ఫెసిలియేటర్గా ఉన్న సైన్సు ఉపాధ్యాయురాలు కే.రాణి పాల్గొన్నారు.

అవసరాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-గూడూరు: మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి జోగి రమేష్, ఎంపి వల్లభనేని బాలశౌరి. ప్రజలకు అవసరమైన సదుపాయాలను సమకూర్చడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరితో కలసి గూడూరు మండల కేంద్రమైన తరకటూరు, గూడూరు గ్రామాలలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. తరకటూరు గ్రామంలో రూ.32 లక్షల ఎంపీ నిధులతో కమ్యూనిటీ హాలు నిర్మాణంతో పాటు రూ.70 లక్షల వ్యయ అంచనాతో విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి నుంచి గూడూరు తాసిల్దారు కార్యాలయం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం రూ.4 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రం (సీ హెచ్ సీ)ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా తరకటూరు, గూడూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పెడన నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.10 కోట్ల సీఎస్ఐఆర్ నిధులను వెచ్చించారని, ఆయన కృషి అభినందనీయమని మంత్రి కొనియాడారు. అందులో భాగంగానే రూ.32 లక్షల వ్యయంతో తరకటూరు గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, గూడూరులో రూ.70 లక్షల నిధుల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణం, రూ.4 కోట్ల వ్యయంతో గూడూరులో సామాజిక ఆరోగ్య కేంద్రం (సీ హెచ్ సీ) నిర్మించడం జరిగిందన్నారు. రూ.50 లక్షల విలువైన వైద్య పరికరాలను అందించినట్లు చెప్పారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి మనిషికి విద్య, వైద్యం అనేవి ఎంతో కీలకమైన అవసరాలు అని, వాటిని ప్రజలకు సమకూర్చడానికి ముఖ్యమంత్రి నిత్యం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్ పథకాలకు ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరింత మెరుగులు దిద్ది ప్రజల జీవన ప్రమాణాలను పెంచారన్నారు. గూడూరు మండల జెడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు, ఎంపిటిసి జక్కా ధర్మారాయుడు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల కృష్ణారావు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, డి సి హెచ్ ఎస్ డాక్టర్ ఎస్.ఇందిరా దేవి, సీహెచ్సీ సూపరింటెండెంట్ డాక్టర్ కె.జ్ఞానరత్న, ఆర్బీకే చైర్మన్ పర్ణం మహాలక్ష్మి నాయుడు, తాసిల్దారు బీవీ ప్రసాద్, తరకటూరు పీఏసీఎస్ గళ్ళా నాంచారయ్య, డాక్టర్లు, వైద్యసిబ్బంది వైఎస్సార్ పార్టీ నాయకులు బూరగడ్డ రమేష్ నాయుడు, గొరిపర్తి రవికుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-గుడివాడ: ఈనెల 12,13,14 తేదీల్లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన కృష్ణా, ఏలూరు జిల్లాల టిడిపి నేతలు, మాజీ మంత్రులు శనివారం స్థానిక వికెఆర్, విఎన్‌బి ఇంజనీరింగ్ కళాశాల అడిటోరియంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిలు కొనకళ్ళ నారాయణ, మాగంటి బాబు, సీనియర్ నేతలు గన్ని వీరాంజనేయులు, పిన్నమనేని బాబ్జి, వైవిబి రాజేంద్రప్రసాద్.వెనిగండ్ల రాములు మాట్లాడుతూ సర్వ నాశనమైపోయిన రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించెందుకే చంద్రబాబు ఇదేం కర్మ పర్యటన. 12వ తేదీ ఉదయం మచిలీపట్నంలోని టిడ్కో ఫ్లాట్ల వద్దనుండి చంద్రబాబు జిల్లా పర్యటన మొదలవుతుందన్నారు. మచిలీపట్నంలో చంద్రబాబు రోడ్ షో ప్రారంభఅవుతుందన్నారు. సాయంత్రం హిందూ కళాశాలలో బహిరంగ సభను నిర్వహించడం, అనంతరం నిమ్మకూరులో రాత్రి బస చేస్తారన్నారు. 13వ తేదీ నిమ్మకూరులో ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో పాల్గొని అనంతరం పార్టీ నేతలతో సమావేశం నిర్వహిస్తారన్నారు.. మధ్యాహ్నం గుడివాడలో చంద్రబాబు రోడ్ షో సాయంత్రం ఇంజనీరింగ్ కళాశాలలో బహిరంగ సభను నిర్వహిస్తారన్నారు. 13వ తేదీ రాత్రి గుడివాడలో బస చేసి, 14వ తేదీఅంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్ని, అనతరం ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో పాస్టర్లతో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనతరం జంక్షన్ మీదుగా నూజివీడులో రోడ్ షోలో పాల్గొని సాయంత్రం బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొటారన్నారు. ఈ పర్యటనలకు ఎన్టీఆర్ ,కృష్ణ, ఏలూరు జిల్లాల నుండి ప్రజలు, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు.

గుడ్లవల్లేరు: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుఈ నెల 13న, గుడివాడ లో జరుపు పర్యటన సందర్భంగా టి.డి.పి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సానుభూతి పరులు పాల్గొని జయప్రదం చేయాలని మండల టి.డి.పి అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి శనివారం చెప్పారు. గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో తీసుకుంటున్న అనుచిత నిర్ణయాల పైనా, ఆర్థిక సంక్షోభం పైనా పార్టీ శ్రేణులు నిరంతరం ప్రజలకు తెలియ చెప్పాలని ఆయన కోరారు. నవరత్నాల పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందనీ, నియంతృత్వ పోకడలతో వ్యవహరిస్తోందనీ, కొసరాజు ఆరోపించారు. వ్యవస్థలనన్నింటిని అవస్థల పాలు చేసిన ఘనత వై.కా.పా ప్రభుత్వానిదేనని ఆయన ధ్వజమెత్తారు. చంద్రబాబు పర్యటన సందర్భంగా ప్రతి గ్రామం నుంచే ప్రజలు కూడా హజరయ్యే విధంగా టి.డి.పి శ్రేణులు కృషి చేయాలని బానయ్య చౌదరి విజ్ఞప్తి చేసారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం నాచుగుంట జాతీయ రహదారి వద్ద శని వారం మధ్యాహ్నం వాటర్ ట్యాంక్ ను ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో పలువురు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రావులపాలెం నుండి ఏలూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు జాతీయ రహదారి నాచుగుంట వద్ద డివైడర్‌లో ఉన్న మొక్కలకు నీరు పోస్తున్న వాటర్ ట్యాంక్ ను బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో పదిమందికి పైగా గాయాలు అయినట్లు తెలిసింది. వారందరిని అంబులెన్స్‌లో తాడేపల్లిగూడెం ప్రాంత ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఆర్టీసీ బస్సు ముందు భాగం తునా తునకలైంది. చేబ్రోలు పోలీసులు ఘటనాస్థలానికి వచ్చి వివరాలు సేకరించారు.

టెన్త్ పరీక్షలకు 10 మంది గైర్హాజరు

విశాలాంధ్ర - కలిదిండి: 10 వ తరగతి పరీక్షలకు 10 మంది విద్యార్థులు గైర్ హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి కే. నరేష్ కుమార్ తెలిపారు. మండలంలో 5 సెంటర్లలో టెన్త్ ఇంగ్లీష్ పరీక్షకు 10 మంది విద్యార్థులు హాజరు కాలేదన్నారు. అరుతెగలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3 విద్యార్థులు, కోరుకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక్కరు, కలిదిండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏ పరీక్ష కేంద్రంలో 4 విద్యార్థులు, బి పరీక్ష కేంద్రంలో ఒకరు, భాస్కరరావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక విద్యార్థి పరీక్షకు హాజరు కాలేదన్నారు. మొత్తం 885 మంది విద్యార్థులకు 875 మంది పరీక్షకు హాజరయ్యారని ఆయన తెలిపారు.

మంచి భవిష్యత్తుకు జగనన్నకు మద్దతు ఇవ్వాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : రాష్ట్ర మంచి భవిష్యత్తుకు జగనన్నకు అందరూ మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు కోరారు. మండలంలోని బొమ్మినం పాడు, గురజ గ్రామాల్లో మా భవిష్యత్తు నువ్వే జగనన్న - మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ఆకాంక్షల మేరకు పాలన చేస్తున్న సిఎం జగన్‌కు అందరూ మద్దతుగా ఉండాలని కోరారు. గ్రామంలోని ఇంటింటికీ జగనన్న కిట్లను అందించారు. ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, వైస్ ఎంపిపి రాచూరి రాధాసుకన్య, నాయకులు కరేటి గోవిందరాజులు, యర్రా శ్రీను, రాచూరి కుమార్, రజిని , దాసరి చిరంజీవి , నేతల మరియరాజు , సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి

విశాలాంధ్ర-ఉంగుటూరు: వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉంగుటూరు మండల వైసీపీ కన్వీనర్ మరడ వెంకట మంగారావు అన్నారు. ఉంగుటూరు మండలం నారాయణ పురంలో శనివారం గృహ సారథు రాలు బందారు సురేఖ నాగరాజు అధ్యక్షతన గృహ సారథులకు వలంటరీలకు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీటీసీ బందారు నాగరాజు, గ్రామ వైసీపీ అధ్యక్షులు పైడి అరుణ్ కుమార్, వార్డు సభ్యులు గంగాధర్, వినోద్ పాల్గొన్నారు.

సమాధుల శుభ్రం

విశాలాంధ్ర-దుగ్గిరాల: ఈస్టర్ పండగ సందర్భంగా మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో శనివారం సమాధులను శుభ్రం శుభ్రం చేసి, సున్నం చల్లి, కొవ్వొత్తులు, సామ్రాణి కడ్డీలు వెలిగించి అలం కరణ చేశారు. నేడు సమాధిలో నుంచి యేసుప్రభు తిరిగి లేచి పునర్ధా నులై బయటికి వస్తారని ఆశతో సమాధులు అలంకరణ చేస్తారన్నారు. అందరికీ ఈస్టర్ పర్వదినాన శుభాకాంక్షలు తెలియజేశారు. కాగితాల రాయప్ప, కాగితాల ప్రసన్న, కాగితాల ఇమ్మానియేల్, కాగితాల ప్రశాంతి, మండేపూడి బ్లేస్సి, కాగితాల ప్రసాదరావు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

బాలింతలకు ఖర్జూర పండ్లు అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పవిత్ర రంజాన్ మాసం పురస్కరిం చుకొని గుంటూరు విభాగం జమాఅతే-ఇస్లామీ-హింద్ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లోని గైనకా లజీ వార్డులో సుమారు 154 మంది గర్భిణీ, బాలింతలకు నాణ్యమైన ఖర్జూర పండ్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి శనివారం అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ ఖర్జూరపు పండ్లు బాలింతలకు బలాన్ని ఇస్తుందని, సమాజంలో ఉన్న పేదలను సహాయం చేయడంలో జమాఅత్ ఇస్లామీ హింద్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాఅతే ఇస్లామి హింద్ సంఘ సేవా కార్యవర్గ సభ్యులు అబ్దుల్ రషీద్, హాఫిజున్, సీమా, మీడియా కార్యదర్శి ముస్తఫా పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రోడ్డు ప్రమాదాల నివారణపై వచ్చే నెలలో గుంటూరులో అవగాహన కార్యక్రమాలు రూపొందిస్తున్నట్టు స్టాఫ్ స్పీడ్ సంస్థ నిర్వాహకురాలు బి.హిమబిందు తెలిపారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే ముస్తఫా కార్యాలయంలో ముస్తఫాను కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్టాఫ్ స్పీడ్ సంస్థ నిర్వాహకురాలు హిమబిందు మాట్లాడుతూ యువత ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేస్తూ నిర్లక్ష్య ధోరణితో నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, దీంతో ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు వచ్చే నెలలో గుంటూరు నగరంలో ఏర్పాటు చేస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు పట్ల యువతను అవగాహన కల్పించే కార్యక్రమాలు పట్ల తనవంతు కృషి ఉంటుందన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో తూర్పు వైసీపీ నాయకురాలు నూరి ఫాతిమా, 1వ డివిజన్ కార్పొరేటర్ కామిరెడ్డి రంగారెడ్డి, వైసీపీ నాయకులు రాచమంటి భాస్కర్ తదితరులు ఉన్నారు.

వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కి తెనాలిలో స్వాగతం

విశాలాంధ్ర-తెనాలి : భారత ప్రధాని నరేంద్రమోదీ శనివారం హైదరాబాద్‌లో ప్రారంభించిన హైదరాబాద్ టు తిరుపతి వందేభారత్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ఈ రోజు సాయంత్రం 4.50గంటలకు తెనాలి చేరుకుంది. ఈ సందర్భంగా వందేభారత్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు తెనాలి ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్, కౌన్సిలర్లు, రైల్వే అధికారులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ నసీమ్ మాట్లాడుతూ ఈ రైలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, ముఖ్యంగా కాలం ఎంతో సేవ్ అవుతుందని చెప్పారు. ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. రైల్వే డిపార్ట్‌మెంట్ ఇంత మంచి అవకాశాన్ని కల్పించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి నాయకులు పాటిబండ్ల రామకృష్ణ మాట్లాడుతూ నరేంద్రమోదీ నాయకత్వంలో ఇలాంటి వందేభారత్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెట్టడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో రైల్వే సిబ్బంది, మున్సిపల్ కౌన్సిలర్లు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

కొండవీటి వాగు పరిశీలన

విశాలాంధ్ర-తాడేపల్లి: ఉండవల్లి గుహలు వద్ద కొండవీటి వాగులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను జనసేన నేతలు శనివారం పరిశీలించారు. నాలుగు సంవత్సరాలుగా కొండవీటి వాగులో గుర్రపు డెక్క పేరుకుపో యిందని జనసేన నేతలు ఆరోపిం చారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఈ గుర్రపు డెక్కను తొలగించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్కసారి కూడా ఈ గుర్రపు డెక్క ను శుభ్రం చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి రావి రామ, నియోజకవర్గ నాయకులు దాసరి శివ నాగేంద్రం, తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి శింగంశెట్టి శ్రీనివాసరావు, యువజన నాయకులు శింగంశెట్టి వెంకట్, గ్రామ ప్రధాన కార్యదర్శి పసుపులేటి జగదీష్, జనసైనికులు మారుతీ, శరత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సాహితీ కళారంగాల వేదిక విజయవాడ

విశాలాంధ్ర-విజయవాడ: సాహితీ కళారంగాల వేదిక విజయవాడ అని హనుమంతరాయ గ్రంథాలయం అధ్య క్షుడు డోగిపర్తి శంకరరావు అన్నారు. గాంధీనగర్‌లో ఆధునిక వసతులతో ఏర్పాటు చేసిన హనుమంతరాయ గ్రంథాలయ కళావేదిక ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. హనుమంతరాయ గ్రంథాలయాన్ని ఆధునీకరించి ప్రజలకు అందు బాటులోకి తీసుకువచ్చామన్నారు. రూ.30లక్షలతో ఆడిటోయాన్ని ఆధునీకరిం చామని, కళాకారులకు, కళాసంస్థలకు అందుబాటులోకి తీసువచ్చామని తెలిపారు. గ్రంథాలయానికి, కళావేదికకు పూర్వవైభవం తీసుకువస్తామన్నారు. కళావేదికను ఆచార్య ఎస్వీ సత్యనారాయణ ప్రారంభించారు. విలువతో కూడిన కార్యక్రమాలు నిర్వహించాని సత్యనారాయణ సూచించారు. గ్రంథాలయ ఆధునిక భవనాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రావి శారద ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గ్రంథాలయం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, పరిశోధకులకు ఉపయోగ పడేలా తీర్చిదిద్దాలని కోరారు. వివిధ రంగాలకు చెందిన ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, డాక్టర్ కామినేని పట్టాబి.రామయ్య, వంగీరామరాజు, డాక్టర్ కే ధర్మారావు, నల్లూరి వెంకటేశ్వర్లు, రంగస్థల నటుడు సంజీవి, హనుమంతరాయ గ్రంథాలయ ప్రధాన కార్యదర్శి డా॥ వీ రామ్‌ప్రసాద్, కార్యదర్శి నీలం దుర్గారావు, కోశాధికారి మహబూబ్ ఆజం పాల్గొన్నారు. అతిథులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

ఓటు నమోదు అందరి బాధ్యత

విశాలాంధ్ర-తాడేపల్లి: ఓట రుగా నమోదు చేసుకోవటం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి బాధ్యత అని కెఎల్ విశ్వవిద్యాలయం విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ చప్పిడి హనుమంతరావు అన్నారు. శనివారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ప్రాతూరు గ్రామంలో కెఎల్‌యు లా కాలేజీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఓటు నమోదుపై ఇంటింటి అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎన్వీఎస్వీ పోర్టల్ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా మొబైల్ యాప్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చునని, లేదా సమీ పంలోని సచివాలయంలో కానీ మీ సేవా కేంద్రాలలో కానీ ఓటరుగా నమోదు చేసుకోవచ్చునని విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ సల హాదారులు డాక్టర్ హబీబు ల్లాఖాన్, డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్‌లు సూచించారు.

పదోతరగతి సర్టిఫికెట్ పోయినది

వరిశే నిఖిల్ గౌతమ్, తండ్రి వరిశే శ్రీనివాసరావు అను నేను ఘంటశాల మండలం దేవరకోట గ్రామ నివాసిని. నేను దేవరకోట నుంచి ఘంటశాల **10వ తరగతి మార్కులిస్ట్** జిరాక్స్ తీయుటకొరకు ఆటోలో రావటం జరిగింది. జిరాక్స్ షాపులో జిరాక్స్ తీయుటకు వెతకగా మార్గమధ్యంలో పడిపోయినది. కావున నాయందు దయవుంచి నా సర్టిఫికెట్ దొరికిన యెడల నా ఫోన్ నెంబర్ **7780421520**కు ఫోన్ చేయగలరు.

పి. నిఖిల్ గౌతమ్, 7780421520

సవరణ

M/s.**శ్రీవెన్ ఇన్ఫోకామ్ లిమిటెడ్** కి సంబంధించి ఈ వార్తాపత్రికలో 07-04-2023 తేదీన ప్రచురించబడిన షెడ్యూలు-I ఫారం-A బహిరంగ ప్రకటనలో దయచేసి పేరా 7ని క్రింది విధముగా చదువుకోగలరు. **7) దివాలా పరిష్కార తీర్మానం ప్రాసెస్‌కు సుమారుగా ముగింపు తేది: ముందుగా ప్రచురించిన తేదీకి బదులుగా 27.9.2023.** చెప్పబడిన నోటీసులోని ఇతర అన్ని విషయాలలో ఎటువంటి మార్పులు లేవు.

సం/- కృష్ణమోహన్ గోళ్ళమూడి
మధ్యంతర దివాలా పరిష్కార నిపుణులు
M/s.శ్రీవెన్ ఇన్ఫోకామ్ లిమిటెడ్
Mob: 9573622744

తేది: 09-04-2023

పార్టీలు మారే ఊసరవెల్లులకు విమర్శించే అర్హత లేదు

- తమ్మిన పోతరాజు ఆదర్శాలను ముందుకు తీసుకెళతాం: జి.కోటేశ్వరరావు
- ఘనంగా తమ్మిన పోతరాజు 41వ వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ: పార్టీల రంగుల మార్చే ఊసరవెల్లుల్లాంటి నాయకులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచే కమ్యూనిస్టులను విమర్శించే అర్హత లేదని సీపీఐ నగర కార్యదర్శి జీ కోటేశ్వరరావు స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే, కామ్రేడ్ తమ్మిన పోతరాజు 41వ వర్ధంతిలో ఆయన పాల్గొన్నారు. స్థానిక కొత్తపేట శ్రీనివాస్ మహల్ సెంటర్ పోతరాజు విగ్రహం వద్ద శనివారం సీపీఐ నగర సమితి సభ్యుడు సింగరాజు సాంబశివరావు అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా కోటేశ్వరరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. తమ్మిన పోతరాజు తాను నమ్మిన సిద్ధాంతంతో తుది శ్వాస వరకు పని చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఇలాంటి నాయకులు నేటి మన సమాజానికి కావాలన్నారు. తమ్మిన పోతురాజు నగరంలో కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని గుర్తు చేశారు. ఆనాడు పొట్టచేతబట్టుకుని నగరానికి వలస వచ్చిన వేలాది మందికి అండగా నిలబడి కొండప్రాంతాల్లో వారికి నివాసాలు ఏర్పాటు చేశారని చెప్పారు. రెండుసార్లు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచి కొండ ప్రాంతం, లోతట్టు ప్రాంతాలు, వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేశారన్నారు. నేటి నాయకులు పదవుల కోసం పూటకో పార్టీ మారుతున్నారని విమర్శించారు. తమ్మిన పోతురాజు ఆశయాలను ముందుకు తీసుకెళతామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ తమ్మిన పోతురాజు జీవితం ఒక పోరాట క్షేత్రం, ఒక గ్రంథాలయం అన్నారు. రాష్ట్రంలో వాడవాడలా, వీధివీధిలో గ్రంథాలయాలు, సాంస్కృతిక కార్యకలాపాలు ఏర్పాటు చేసి పోతురాజు ఆదర్శపాయంగా నిలిచారు. తమ్మిన పోతురాజు, మరపిళ్ళ చిట్టి, పోతిన చిన్నా, సుబ్బరాజు, నాసర్ వల్లి లాంటి నాయకులు నీతి నిజాయతీతో ప్రజల కోసం పని చేశారని, ఎప్పుడూ వ్యక్తిగత దూషణలకు వెళ్లలేదన్నారు. నిజాయతీతో ప్రజల కోసం పని చేస్తున్న కమ్యూనిస్టులను విమర్శించే అర్హత పార్టీలు మార్చే నాయకులకు లేదన్నారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో జగన్ దుష్పరిపాలన సాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సెక్యూలరిజాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనంపై ఉందన్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు బీజేపీ, వైసీపీ పాలనలకు వ్యతిరేకంగా ఈనెల 14 నుంచి 30 వరకు 'మోదీ హటావో-దేశ్ కో బచావో' ప్రచార యాత్రను ఉభయ కమ్యూనిస్టు పార్టీలు చేపట్టనున్నాయన్నారు. ఈ యాత్రల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా నాయకులు తమ్మిన పోతరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడియ్య, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు డి.వి.రమణబాబు, కొట్టు రమణారావు, సంగుల పేరయ్య, తూనం వీరయ్య, ఓర్సు భారతి, దుగ్గిరాల సీతారావమ్మ, సీపీఐ 51వ డివిజన్ కార్యదర్శి దాసిన నారాయణరావు స్థానిక నాయకులు బొర్రా రామకృష్ణ, గూడెల జనార్థన్, శీలం సోమేశ్వరరావు, బెవర శ్రీనివాసరావు, చింతాడ పార్వతి, దుర్గాసి రమణమ్మ, ఎస్‌కె.నజీర్, ప్రతిపాటి రాజు, గాడి రాము, ఆర్.అనసూయ, బి.ఝాన్సీ, కొరగంజి దుర్గాంబ, కంచర్ల నాగేశ్వరరావు, ఎస్.వి.రమణ, పగిడికత్తుల రాము, ఉప్పలపాటి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ(చిట్టినగర్): సీపీఐ అధ్వర్యంలో 48వ డివిజన్ రెండు ప్రాంతాలలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, నగర కమ్యూనిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ తమ్మిన పోతరాజు 41వ వర్ధంతి కార్యక్రమం డివిజన్ కార్యదర్శి ఎస్‌వీ రమణ అధ్యక్షతన ఉప్పలపాటి రామచంద్ర రాజు భవనం వద్ద జరిగింది. తమ్మిన పోతరాజు చిత్ర పటానికి నగర కార్యవర్గ సభ్యులు డీవీ రమణబాబు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంజనేయ వాగు వద్ద కొరగంజి జరిగిన కార్యక్రమంలో శేఖర్ బాబు యూనిట్ అధ్వర్యంలో తమ్మిన పోతరాజు విగ్రహానికి డివిజన్ కార్యదర్శి ఎస్ వి రమణ దండ వేసి నివాళు లర్పించారు. డివిజన్ సహాయ కార్యదర్శి బెవర శ్రీనివాసరావు, కొరికానా నీలం నాయుడు, ఈద్గా కార్యదర్శి ఎస్.కె బాషా, చీర్ల రామస్వామి, కరోతి వెంకటేశ్వరరావు(గోల్డ్ మెన్) కుసుగంటి సత్యనారాయణ, మండపాక శ్రీను, కొరికాన రామినాయుడు, పబ్బిశెట్టి నాగరాజు, బెవర దుర్గారావు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో శ్రీరామ్ తాతయ్య

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు గ్రామంలోని మోడల్ కాలనీకు చెందిన ఎస్ కె.చిన్నోడు (చిన్న) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో టీడీపీ జాతీయ కోశాధికారి, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు. టీడీపీ నాయకులు, మాజీ జెడ్పీటీసీ గజ్జి కృష్ణమూర్తి, కర్ల నాగేశ్వరరావు, ఎస్‌కె చిన్నా, షేక్ నాగుల మీరా, షేక్ జానీ, డాక్టర్ జాఫర్, ఎస్ కె. అజాద్, ఎస్ కె. బాషా. ఎస్‌కె సుభానీ పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం

విశాలాంధ్ర-తిరువూరు: పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి అన్నారు. శనివారం తిరువూరు పట్టణంలోని ఒకటో వార్డులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఇళ్లకు సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథంతో కలిసి పర్యటించి వారికి అందుతున్న పథకాల వివరాలు తెలుసుకున్నారు. నగర పంచాయతీ చైర్ పర్సన్ గతం కస్తూరిబాయి, వైస్ చైర్ పర్సన్ లు విజయలక్ష్మి, వెంకటేశ్వరి, వార్డు కౌన్సిలర్లు నిర్మల, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, శ్రీనివాసరావు, రమాదేవి, ప్రసాద్, దుర్గారావు, వైఎస్ఆర్సిపి నాయకులు నాగేశ్వరరావు, అజీజ్, వేణుబాబు, చెన్నారావు, గోపాలరావు, శోభనాద్రి, శ్రీనాథ్, నెహ్రూ, జాకీర్ హుస్సేన్ లు పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో జాతీయ గుర్తింపు తేవాలి: కలెక్టర్

విశాలాంధ్ర- విజయవాడ (కృష్ణలంక): చదరంగం పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చి జిల్లాకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు జిల్లా చెస్ అసోసియేషన్ ప్రతినిధులకు సూచించారు. రాష్ట్రంలో ప్రప్రథమంగా నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి బాలికల రేటింగ్ టోర్నమెంట్‌కు సంబంధించిన కరపత్రాలను కలెక్టర్ స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం విడుదల చేశారు. జిల్లాకు చెందిన కోనేరు హంపి, లలితబాబుతో పాటు అనేక మంది క్రీడాకారులు రాష్ట్రం తరుపున జాతీయ అంతర్జాతీయ స్థాయి చెస్ పోటీల్లో పాల్గొని విజేతలు కావడం ద్వారా ఎంతో పేరు ప్రఖ్యాతలను తీసుకువచ్చారన్నారు. రాష్ట్ర స్థాయి అండర్ 17 బాలికల రేటింగ్ టోర్నమెంట్ మొట్టమొదటి సారిగా నిర్వహించడం అభినందనీ యమన్నారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పోటీలు ఎంతో దోహదపడుతాయన్నారు. ఈనెల 20 నుంచి 23 వరకు నిర్వహించే వీరమాచనేని విజయలక్ష్మి మెమోరియల్ చెస్ ఛాంపియన్ పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఎం.ఫణికుమార్, ట్రెజరర్ ఎస్.ఎ.గఫర్, పీఆర్‌వో రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఓ కల చిత్ర యూనిట్ సందడి

విశాలాంధ్ర- విజయవాడ (లబ్బీపేట): ఓ కల చిత్ర యూనిట్ విజయవాడ నగరంలో శనివారం సందడి చేసింది. అందమైన ప్రేమ కావ్యం ఓ కల చిత్రమని ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని హీరో ఏలేటి గౌరిష్ కోరారు. చిన్న చిత్రాలను ప్రేక్షకులు ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నగరంలోని బెంజ్ సర్కిల్ లోని జె డి ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్లో ఓ కల చిత్రానికి సంబంధించిన విశేషాలను యూనిట్ సభ్యులు వెల్లడించారు. తోలుత హీరో ఏలేటి గౌరిష్ మాట్లాడుతూ ఓ కల చిత్రం ఈ చిత్రం యువతీ యువకులకు కచ్చితంగా నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రముఖ దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి తమ చిత్ర ప్రమోషన్ కు రావడం తమకు సంతోషంగా ఉందన్నారు. ప్రముఖ కమెడియన్ ఆలీ, వైవా రాఘవ్, దేవి ప్రసాద్ ప్రధాన పాత్రలు పోషించారని చెప్పారు. దర్శకుడు దీపక్ చిత్ర నిర్మాణంలో ఎక్కడ కాంప్రమైజ్ కాలేదని ప్రతి సన్నివేశం అద్భుతంగా వచ్చేలా ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీన డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ఓ కల చిత్రం స్ట్రీమింగ్ కా ఉందని ప్రేక్షకులు తప్పక తమ చిత్రాన్ని వీక్షించి తమను ప్రోత్సహించాలని కోరారు. తదనంతరం దర్శకుడు దీపక్ మాట్లాడుతూ తమ చిత్రాన్ని వెండితెరపై రిలీజ్ చేయాలనుకున్నాం కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఓటీటీ లకే ప్రేక్షకులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అందుకే ఓటీటీ లో రిలీజ్ చేస్తున్నట్లు ఆయన వివరించారు. విలేకరుల సమావేశంలో సంగీత దర్శకుడు నీలేష్,నిర్మాతలు ఆదిత్య రెడ్డి, రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

కూచిపూడి నృత్య ప్రదర్శన అభినందనీయం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: జెఎంఎస్ నాట్యవేద అకాడమీ ఆఫ్ మ్యూజిక్ అండ్ డాన్స్ నెలవారీ కార్యక్రమాల్లో భాగంగా శనివారం సాయంత్రం ఘంట సాల సంగీత కళాశాలలోని కళావేదికపై ప్రదర్శితమైన కూచిపూడి నాట్యాం శాలు ఆద్యంతం అభినందనీయంగా సాగాయి. నాట్యాచార్యుడు జంగం విజయ కుమార్ పర్యవేక్షణలో జంగం సోదరీమణులు శిరీష, మనీషా చక్రవర్తుల నృత్య చేశారు. సాయిశ్లోక, వేదశ్రీ, యశశ్రీ, నవ్య, మౌనిక, తీర్థ, పూజిత,సాయి రుఖాన్, రిచిత, సన్నిహిత, వర్షిణి తదితర 40 మంది చిన్నారులు అనేక అంశాలను రమణీయంగా ప్రదర్శించారు. తొలుత జరిగిన సభా కార్యక్రమంలో సంస్కృతాంధ్ర భాషా పండితులు డాక్టర్ గుమ్మా సాంబశివరావు, భాషా చతురులు గోళ్ల నారాయణరావు, భాషానువాదకులు డాక్టర్ వెన్నా వల్లభరావు మాట్లాడారు. కార్యక్రమ జంగం శ్రీనివాస చక్రవర్తి నిర్వహించారు.

మణిపాల్‌లో కాలేయ చికిత్సలు

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ వైద్యరంగానికి సరికొత్త సేవలు అందిస్తున్న మణిపాల్ హాస్పిటల్స్ నగరంలోని గేట్ వే హోటల్ లో ప్రత్యేక మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మణిపాల్-సౌత్ ఏషియన్ లివర్ యూనిట్ భాగస్వామ్యంతో గడిచిన ఆరు నెలల్లో సాధించిన అద్భుతమైన చికిత్స ఫలితాలను మణిపాల్ హాస్పిటల్ ప్రతినిధులు వెల్లడించారు. ఈ సందర్భంగా సౌత్ ఏషియన్ లివర్ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకుడు, సీనియర్ లివర్ స్పెషలిస్ట్ , ట్రాన్స్ప్లాంట్ సర్జన్ ప్రొఫెసర్ డాక్టర్ టామ్ చెరియన్ మాట్లాడుతూ ఈ హాస్పిటల్ లో అత్యంత క్లిష్టమయిన కాలేయ శస్త్రచికిత్సలను కూడా ప్రారంభిస్తున్నామన్నారు. ఇందులో ముఖ్యంగా మరణాంతర కాలేయ మార్పిడి, కాలేయ దాతల ద్వారా చేసే మార్పిడి, క్యాన్సర్లకు లివర్ రెసెక్షన్లు, పోర్టల్ వెయిన్ థ్రాంబోసిస్ కోసం మార్పిడి, చిన్న వయసు వారిలో కాలేయ మార్పిడి లాంటి మొదలైనవి మణిపాల్ హాస్పిటల్ లో నిర్వహించామని చెప్పారు. మణిపాల్ హాస్పిటల్ విజయవాడ డైరెక్టర్ డాక్టర్. సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ, "మణిపాల్ హాస్పిటల్ విజయవాడలో కాలేయ చికిత్సకు సంబంధించి కావలసిన వైద్య సదుపాయాలు అన్నీ కూడా పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయన్నారు. వైద్య నిపుణులు, పారామెడిక్స్‌కు మణిపాల్ ప్రసిద్ధి చెందిందన్నారు. విజయవాడ ప్రజలు ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను ఉపయోగించుకోవాలని నాణ్యమైన చికిత్సను పొందాలని మేము కోరుతున్నాము". అని అన్నారు. అనంతరం నిపుణులతో పాటు విజయవంతమైన 12 కాలేయ మార్పిడి పూర్తయిన వారితో మీడియా ముఖాముఖి నిర్వహించారు.

హెచ్‌యూఐడీలో హక్కుల రక్షణ

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట): ఈనెల 1 నుంచి హాల్మార్క్ యూనిక్ ఐడెంటీఫికేషన్ నంబర్' లేని బంగారు ఆభరణాల అమ్మకాలను అనుమతించ కూడదని కేంద్ర వినియోగ దారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ తీసుకున్న నిర్ణయం తీసుకున్నట్లు మలబార్ సంస్థల అధినేత ఎమ్‌పి.అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పుడు కొత్త సంస్కరణలతో, 2023 ఏప్రిల్ 1 నుండి, హెచ్ యుఐడి కోడ్తో కూడిన ఆభరణాలను మాత్రమే దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని మలబార్ షోరూములలో విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ సంస్కరణలు స్వచ్ఛమైన బంగారాన్ని పొందేలా చూడమే కాకుండా కస్టమర్ల హక్కులు పూర్తిగా హెచ్ యుఐడి ద్వారా రక్షించబడతాయని తెలిపారు. స్వచ్ఛతను నిరూపించే పరీక్ష చేయబడటమే నంబర్' ముద్రించబడుతుందని, కాకుండా హాల్మార్కింగ్ కేంద్రాలలో ప్రతి ఆభరణంపై 'హాల్మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ గత 23 సంవత్సరాలుగా బిఐఎస్ హాల్మార్కింగ్ అమల్లో ఉందని వివరించారు. ప్రస్తుతం,హెచ్ యుఐడి ని బిల్లింగుతో లింక్ చేయలేదని, బిల్లులలో హెచ్ యుఐడి కోడ్ను కూడా పేర్కొనడం తప్పనిసరి ద్వారా, లొసుగులను తొలగించి పన్నుల ఎగవేతను నిరోధించవచ్చన్నారు. ఎందుకంటే ఒక్కో ఆభరణానికి ఒక్కో ప్రత్యేక కోడ్ ఉంటుందని, హెచ్ యుఐడి సిస్టమ్తో బిల్లింగ్ను లింక్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ విప్లవాత్మక చర్య వల్ల వినియోగదారుడే కాదు, సమాజం మొత్తం ప్రయోజనం పొందుతుందని, ఎందుకంటే పన్ను ద్వారా వచ్చే ప్రతి పైసా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు.

మట్టి మాఫియా ఆగేనా...?

విశాలాంధ్ర- విస్సన్నపేటటౌన్: కొన్ని సంవత్సరాలుగా మైలవరం నియోజకవర్గంలోని మద్దులపర్వ నుంచి పెద్దఎత్తున విస్సన్నపేటకు మట్టి తరలిస్తున్నారని, దీని వెనుక నియోజకవర్గస్థాయి మట్టి మాఫియా పనిచేస్తోందని విమర్శలు వచ్చాయి. విస్సన్నపేటలో పేదల ఇళ్లకు మట్టి తరలించే వాహనాలపై చర్యలు తీసుకుంటున్న అధికారులు బహిరంగంగా రెవిన్యూ కార్యాలయం మీదుగా మద్దులపర్వ మట్టి మాఫియా ఏళ్ల తరబడి కార్యకలాపాలు సాగిస్తున్నా, అంతంతమాత్రపు చర్యలు కూడా లేవన్న విషయాన్ని గతంలో 'విశాలాంధ్ర'లో కథనం ప్రచురితమయ్యింది. తాజాగా ఈ వాహనాలను గత రెండురోజులుగా అధికారులు అడ్డుకుని, వాహనాలు స్వాధీనం చేసుకుంటున్నారు. మద్దులపర్వ నుంచి విస్సన్నపేటకు మట్టి తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను శుక్రవారం అధికారులు పట్టుకోగా, శనివారం మరో మూడు ట్రాక్టర్లు స్వాధీనం చేసుకున్నారు. మైలవరం నియోజకవర్గంలో పెద్దఎత్తున మట్టి మాఫియా సాగుతోందని, దీన్ని అరికట్టాల్సిన అవసరం ఉందని స్వయంగా అక్కడి అధికారపార్టీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పత్రికాముఖంగా ప్రకటించిన నేపథ్యంలో అధికారుల దాడులు చర్చనీయాంశంగా మారాయి. తాజా చర్యలతో విస్సన్నపేటలో ఏళ్ల తరబడి సాగుతున్న మట్టి మాఫియాకు అడ్డుకట్ట పడుతుందా లేదా అనే విషయమై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత మాఫియాకు చెందిన వాహనాలు గతంలో పట్టుబడిన సందర్భాల్లో కొందరు మైలవరం నియోజకవర్గస్థాయి నేతలు అధికారులపై ఒత్తిళ్లు తెచ్చారని, తాజాగా ఈ ఒత్తిళ్లు ఎంతవరకు పనిచేస్తాయో వేచి చూడాలని ప్రజలు బహిరంగంగా వ్యాఖ్యలు చేస్తున్నారు.

టెర్రస్ గార్డెన్‌పై శ్రద్ధ పెట్టాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక): టెర్రస్ గార్డెన్‌ల ద్వారా పండ్లు ఆకుకూరలను స్వయంగా పండించి ఉపయోగించుకోవడం ద్వారా పూర్తి పౌష్టికాహారాన్ని తీసుకోగలుగుతారని మిద్దె తోటల పెంపకంపట్ల ప్రజలు మరింత ఆసక్తి చూపాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ కార్యదర్శి సుంకర నాగభూషణం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శనివారం కలెక్టర్‌ను కలిసి తుమ్మేటి రఘోత్తమరెడ్డి రచించిన మిద్దె తోట పెంపకం పుస్తకాన్ని బహుకరించారు. టెర్రస్ గార్డెన్ నిర్వహించేవారికి ప్రభుత్వ ప్రోత్సహకాలను అందిస్తామని, వర్మి కంపోస్టు, పోస్టు హార్వేస్ట్ టెక్నాలజిని, ట్రైకోడెర్మో వంటి హాని తలపెట్టని ఫంగస్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. నిర్వాహకులు విత్తనాలను శుద్దిచేసి నాటేలా విత్తన శుద్ధిపై అవగాహన కల్పించి టెర్రస్ గార్డెన్ ద్వారా పండించిన కూరగాయలు, ఆకుకూరలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మా దరిద్రం నువ్వే జగన్ అని పెట్టుకోండి : బేగ్

విశాలాంధ్ర -విజయవాడ (వన్‌టౌన్): మా నమ్మకం నువ్వే జగనన్న కాకుండా మా దరిద్రం నువ్వే జగన్ అని పెట్టుకోమని టీడీపీ మైనారిటీ నాయకులు ఎమ్.ఎస్.బేగ్ విమర్శించారు. శనివారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వెలంపల్లి శ్రీనివాస్ తన స్థాయిని మరిచి మట్లాడుతున్నారని రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తన తండ్రి ఎమ్.కే.బేగ్ ఆనాడు ఎర్రకట్ట నిర్మాణం చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించారని, ప్రస్తుతం ఎర్రకట్ట రోడ్డును పూర్తిగా గాలికి వదిలేశారన్నారు. నాలుగు నెలల్లో పూర్తి కావాల్సిన కేటీ రోడ్డు ఇప్పటికి పూర్తి కాలేదన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం అన్నారు. శిలాఫలాకలతోనే వీరి పాలన ముగుస్తుందన్నారు. డివిజన్ అధ్యక్షులు కుప్పుల గంగాధర్‌రెడ్డి, శివ శర్మ, తస్నీమా భాను, మాట్లాడుతూ నారా లోకేష్ గురించి మాట్లాడే అర్హత వెలంపల్లికి లేదన్నారు. పదవుల కోసం ఇప్పటికి మూడు పార్టీలు మారిన వెలంపల్లి రేపు ఏ పార్టీలో ఉంటారో కూడా ఆయనకే తెలియలేదన్నారు. లోకేష్ పై విమర్శలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు సురభి బాలు, షేక్.సుభాని, దూది బ్రహ్మయ్య, భోగవల్లి నాగబాబు, దేవరకొండ చక్రవర్తి, సందక సురేష్, నీలం మనోజ్, పిళ్ల సుదర్శన్, సారేపల్లి రాధాకృష్ణ, యేదుపాటి రామయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

కశ్మీర్‌కు ప్రత్యేక పర్యాటక రైలు

విశాలాంధ్ర- విజయవాడ(గాంధీనగర్): వేసవి సెలవుల్లో కుటుంబంతో కలసి కశ్మీర్ అందాలను తిలకించడానికి భారతీయ రైల్వే ప్రారంభించిన భారత్ గౌరవ పథకం పేరుతో దేశంలో పర్యాటక రంగాన్ని మరింత విస్తరించటానికి రైల్వే శాఖ ప్రైవేట్ భాగస్వామ్యంతో కలసి సౌత్ స్టార్ రైల్ పేరిట విజయవాడ మీదుగా కాశ్మీర్‌కు వెళ్ళటానికి మే 11న ప్రారంభమవుతుందని ట్రావెల్ ఎండి విఘేష్ గణేష్ తెలిపారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విజయవాడ ఇన్‌చార్జి దినేష్‌తో కలసి ఆయన మాటాడారు. బుకింగ్, ఇతర వివరాలు కోసం వెబ్‌సైట్ www.railtourism.com, విజయవాడ కార్యాలయంలో 7876101010, 9500078284లో సంప్రదించాలన్నారు.

కోటకు పద్మ పురస్కారం గర్వకారణం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: తెలుగు నాట ఆధ్యాత్మిక ధార్మిక తత్వాలను ప్రబోధిస్తూ భక్తిరస ప్రధానంగా నవరసాలతో పండిత పామరులను రంజింప చేస్తూ వర్ధిల్లిన సకల కళా సమాహారమైన హరికథా గానకళా ప్రక్రియను గుర్తించి కోట సచ్చిదానంద శాస్త్రికి పద్మ పురస్కారాన్ని భారత ప్రభుత్వం ప్రదానం చేయటం తెలుగు సంస్కృతిని గుర్తించి ఇవ్వటమేనని అది తెలుగుజాతికి గర్వకారణమని మధ్య నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ అన్నారు. కోట సచ్చిదానందశాస్త్రి భాగవతార్ పద్మశ్రీ పురస్కారం అందుకున్న సందర్భంగా దమ్మాలపాటి రామారావు మెమోరియల్ ట్రస్ట్ శనివారం శ్రీ సీతారామ కళ్యాణమంటపంలో సచ్చిదానందశాస్త్రి భాగవతార్ కు అభినందన పూర్వక సత్కారం జరిగింది. సభాధ్యక్షునిగా డాక్టర్ కప్పగంతు రామకృష్ణ వ్యవహరించగా, విశిష్ట అతిథులుగా డాక్టర్ జంధ్యాల శంకర్, బుర్రా పద్మనాభ శర్మ భాగవతులు, కార్పొరేటర్ వి ఎన్ డి ఎస్ ఎస్ మూర్తి తదితరులు ప్రసంగించారు.

విశాలాంధ్ర ఎన్‌టీఆర్ జిల్లా

10 నుంచి చెస్ శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: మొగల్రాజపురంలోని గ్లోబల్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి వేసవి శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు గ్లోబల్ చెస్ అకాడమీ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ఖాసీం తెలిపారు. ఈ నెల 10 నుంచి జూన్ 10 వరకు ఈ క్యాంప్‌ను నిర్వహించనున్నట్లు చెప్పారు. 5 నుంచి 15 సంవత్సరాల బాలబాలికలు ఈ క్యాంపులో పాల్గొనేందుకు అర్హులన్నారు. 10వ తేది సాయంత్రం 4 గంటలకు క్యాంపు ప్రారంభమవుతున్నారు. మరిన్ని వివరాల కోసం 9849514138 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

చేకూరిన సదుపాయం

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అధికారులు డెస్కులు ఏర్పాటు చేశారు. మండల కేంద్రమైన విస్సన్నపేటలో ఐదు కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేయగా, వీటిలో సెయింట్ థెరిస్సా పాఠశాల కేంద్రంలోని రెండు గదుల్లో విద్యార్థులు అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారు. 1,3 నెంబరు గదుల్లో కేవలం కుర్చీలు ఏర్పాటు చేసిన అధికారులు డెస్కులు ఏర్పాటు చేయని విషయమై చంద్రుపట్ల గ్రామానికి చెందిన భూక్యా రామ్మూర్తి నాయక్ అనే వ్యక్తి అధికారులకు ఫిర్యాదు చేసి 'విశాలాంధ్ర' దృష్టికి తెచ్చారు. ఈ విషయమై శుక్రవారం కథనం చూసిన అధికారులు శనివారం జరిగిన పరీక్షకు సంబంధిత గదుల్లో డెస్కులు ఏర్పాటు చేశారు.

ఉత్సాహంగా 'రన్ ఫర్ జీసస్'

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట): మృత్యుంజయుడైన యేసుక్రీస్తు సందేశం ప్రేమ, శాంతి సందేశం కావాలని విజయవాడ కథోలికపీఠం అర్చయం బిషప్ తెలగతోటి రాజారావు, కృష్ణా-గోదావరి దయాసిస్ సియస్ఐ బిషప్ టి. జార్జి కొర్నెలియస్ ఉద్ఘాటించారు. ఏపి ఫెడరేషన్ ఆఫ్ తెలుగు చర్చిస్, విజయవాడ అన్ని క్రైస్తవ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఉత్సాహంగా 'రన్' ఫర్ జీసెస్' భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈస్టర్ (పాస్కా) పర్వదినం సందర్భంగా బెంజిసర్కిల్ సమీపంలోని నిర్మలా కాన్వెంటు ప్రక్కన, సెయింట్ పాల్స్ కథెడ్రల్ చర్చి) ప్రాంగణంలో శనివారం ఉదయం 6.30 గంటలకు ఆర్సీయం బిషప్ జోసఫ్ రాజారావు, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, బిషప్ బి. ఎబినైజర్, రెవ. ఆలూరి విశ్వప్రసాద్ తదితరులు కాగడాలు వెలిగించి, 'రన్ ఫర్ జీసెస్' జెండా ఊపి ఆనందోత్సాహాల మధ్య రన్ ఫర్ జీసెస్ (యేసు కోసం పరుగు) ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 'రన్ ఫర్ జీసెస్' కార్యనిర్వాహకులు మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పాస్టర్ బెల్లంకొండ శివాజీరాజు, పాస్టర్ ఆలూరి విశ్వప్రసాద్, పాస్టర్ ఎస్. జయకుమార్ బాబు, పాస్టర్ శీలం ప్రవీణ్, పాస్టర్ ఇందుపల్లి కరుణానిధి, మాజీ డిప్యూటీ మేయర్ సిరిపురపు గ్రిటన్, ఆర్సీయం ప్రతినిధి అశోక్ కుమార్ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌కు వితరణ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: మండలంలోని జయంతి పురం గ్రామానికి చెందిన టీడీపీ కుటుంబ సభ్యులు జగ్గయ్యపేట పట్టణంలో 277 రోజుల నుంచి నిర్విరామంగా పేద ప్రజలకు ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్‌కు రూ.17వేల నగదును టీడీపీ జాతీయ కోశాధికారి, నియోజకవర్గ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)కు అందజేశారు. ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొటారు సత్యనారాయణ ప్రసాద్, మేకా వెంకటేశ్వర్లు, కట్ట వెంకట నరసింహారావు, యానాల గోపీచంద్, మైనేని.రాధాకృష్ణ గ్రామ నాయకులు భూక్యవాచ్యా, ఇస్లావత్ అర్జున, భూక్య దుర్గ, ఇస్లావత్ శ్రీను, మలావత్ వెంకటేశ్వర్లు(సేటియ), బాణావత్ శ్రీను, వాడ కొప్పుల కొండ, లాహోరీ చైతన్య, లాహోరి నాగరాజు, లాహోరి ఆదినారాయణ, బాణావత్ గొట్రియ, బాణావతి నరసింహ, భూక్య నాగరాజు, ఇస్లావత్ కృష్ణ, లాహోర్ కొండ, బాణావత్ నాగు, బాణావతి సైదా, కేలి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తాటిగుమ్మిలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-వీరులపాడు: తాటిగుమ్మి గ్రామంలో కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 17వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం వెంకటేశ్వర స్వామి కల్యాణం, మధ్యాహ్నం అన్నదానం చేయనున్నట్లు ఆలయ ధర్మకర్త కొండపు రెడ్డి వెంకట్రామిరెడ్డి తెలిపారు. గరుడ వాహన సేవ, గ్రామోత్సవం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ: భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకులు, భూ పోరాట యోధులు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 29వ వర్ధంతి ఆదివారం నిర్వహించనున్నట్టు సీపీఐ నగర కార్యదర్శి జీ కోటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటలకు పోలీస్ కంట్రోల్ రూమ్ ఎదురుగా ఉన్న రాజేశ్వరరావు విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఆయన పేరొన్నారు.

దేవాలయ భూముల కౌలుకు బహిరంగ వేలం

విశాలాంధ్ర-కంచికచర్ల: మండలంలోని గొట్టెముక్కలలో వేంచేసి యున్న శ్రీ శంభులింగేశ్వర, శ్రీ వసంత వేణు గోపాల స్వామి దేవాలయం, వీరులపాడు మండలం పరిధిలోని జమ్మవరం గ్రామంలో శ్రీ విశ్వేశ్వర స్వామి గోక రాజు పల్లి గ్రామంలో శ్రీ రామలింగే శ్వర స్వామి దేవాలయములకు సంబంధించిన భూములను ఈనెల 12న ఉదయం 10 గంటలకు ఆయా దేవాలయాల ఆవరణలో బహిరంగ కౌలు వేలంపాట నిర్వహించబడునని నందిగామ డివిజన్ దేవదాయ శాఖ తనిఖీదారు కేవీ అనురాధ ఓ ప్రకటనలో తెలిపారు.

మత్స్యకారులకు భరోసా ఇస్తోన్న ప్రభుత్వం

విశాలాంధ్ర-తిరువూరు: మత్స్యకారులకు జీవనోపాధి కల్పనలో భాగంగా అన్ని చెరువుల్లో చేప పిల్లలను వదిలే కార్యక్రమం చేపట్టినట్లు తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణ నిధి అన్నారు. మండలంలోని రోలుపడి ఊర చెరువులో మైనర్ ఇరిగేషన్ శాఖ, మత్స్య శాఖ సంయుక్తంగా చేపట్టిన చేప పిల్లల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చేప పిల్లలను చెరువులో వదిలిన ఎమ్మెల్యే మాట్లాడారు. రూ. 2 లక్షల విలువైన చేప పిల్లలను ప్రభుత్వం ఉచితంగా అందజేసినందున వాటి ద్వారా మత్స్యకారులు లబ్ధి పొందాలని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు డైరెక్టర్ బండి సుజాత, జడ్పిటిసి సభ్యుడు రామచంద్ర రెడ్డి, ముష్టికుంట్ల, లక్ష్మీపురం పిఎసిఎస్ చైర్ పర్సన్ లు బండి రవికుమార్, తాళ్లూరు నవీన్ కుమార్, రోలుపడి సర్పంచి ముండ్లపాటి కాంతమ్మ, వెంకటరత్నం పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నిత్య అన్నదాన పథకమునకు ఏలూరు జిల్లా నూజివీడు పట్టణానికి చెందిన ఉప్పుగుండ్ల మహేష్ బాబు-జయలక్ష్మి త్రివేణి దంపతులు వారి కుమారుడు వెంకట శివకుమార్ పేరుపై రూ.23,800, ఆలయ చైర్మన్ చెన్నకేశవరావు చేతుల మీదుగా విరాళంగా అందజేశారు. ఆలయ ఇన్‌స్పెక్టర్లు కృష్ణమోహన్, జేఎస్‌వి ప్రసాదు, అర్చకులు, వేద పండితులు ఆశీర్వదించి, శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.